** కథానిక **********

ఎవరికోసం?

********** శ్రీ 'రామకృష్ణ' **

అరి చిన్న రైలుస్టేషను. చుట్టూ కూర్చుని ఏదో రాసుకుంటుండే వచ్చి దయ్యాల్లా తెల విరబోసుకున్న తాళి చెట్లనై బురదలా కుళ్తోంది నీకటి' కాయమ..ట్టలు క్రమ్మిన ఆకాశం - కొరికేసేస్తున్న చలిగాలి - తుప్పరగా కురుస్తున్న వాన - మధ్య మధ్య మెరపులతో ఉరుములు.

ఆ చిన్న రైలుస్టేషనులో - మరణ శయ్యమీద పలకరిస్తున్న యువకుడి హృదయంలా - కంపిస్తున్న చిమ్నీ దీపాల మసక వెలుతురులో మైథిలీ చూసుకున్నాడు మేజర్ రామచంద్ర. రెండు గంటలయింది !

"ట్రెయిన్ నాలుగుగంటలులేటు" అన్నాడు కునికిపాట్లుపడ్తూ నీళ్ళ రెట్టు కాలుస్తున్న స్టేషన్ మాస్టర్.

"బండివచ్చేసరికి తెల్లవారుతుంది" అనుకుంటూ, వెయిటింగు రూములో విరగటానికి సిద్ధంగా ఉన్న పడక కుర్చీలో నడుం వాల్చాడు మేజర్ రామచంద్ర.

పది సంవత్సరాల తరవాత యింటికి తిరిగి వస్తున్నాడు. ఇన్నాళ్లూలేనిది, యిప్పుడు క్షణం ఆలస్యం కూడా భరించలేకపోతున్నాడు. అతని కెంతో సంతోషంగా ఉంది. ఆనందంతో ఉక్కిరి బిక్కిరైపోతున్నాడు. కాని ఏం లాభం ?

తనెంత తొందరగా యిల్లుచేరాలనుకుంటున్నాడో అంత ఆలస్య మౌతూంది — ఎక్కడో తుఫాను రావటంతో రైళ్ళు సరిగ్గా నడవటం లేదు.

చీకటిని తిట్టుకున్నాడు రామచంద్ర. తుఫానుగాలికి విసుక్కున్నాడు.

ఇంటికి వెళ్ళాలి. అవును ? అమ్మా నాన్నా పెద్దవాళ్ళయి యుంటారు. పాపం — తను చచ్చిపోయినట్లే భావించుకుంటారు. ఎంత బాధ పడ్డారో ? అయితేనేం ? తనని మళ్ళీ అనుకోకుండానూ ఎంత పొంగిపోతారు. తమ్ముడేంచేస్తున్నాడో ? చాలా ఏదో ఉద్యోగంచేస్తూ ఉంటాడు. పెళ్ళికూడా అయే ఉంటుంది.

బ్రహ్మానందం ఏంచేస్తున్నాడో ? వెనవ ఉడుకుమోతు మొహంవాడూను.

వెంకటేశంగాడు గిరజాలు పెంచుకుని సినిమాల్లో జేరాలంటూ పాతిక రూపాయలు కాజేసి పారిపోయాడు. సినిమాల్లో జేరాడోలేదో ? వాడి మొహం ! వస్తులు పలకటం చేతగాని చింకిరికళ్ళసన్యాసి వాడెలుకు పనికొస్తాడూ ? మళ్ళీ యింటికొచ్చి కర్ణికం లెక్కలు రాసుకుంటూ కాలక్షేపం చేస్తున్నాడేమో !

సుబ్బిగాడు ఏం చేస్తున్నాడో. ఎంత వెర్రిబాగులవాడు. ఇంట్లో వాళ్ళకితప్ప అందరికీ నోట్లో నాలుకలా ఉండేవాడు. అన్నట్టు ఆ చారి ! ఆ పంతులమ్మ ఒకటి పట్టుకుంది వాణ్ణి శనిలాగ. వాడి యీడెక్కడ. దాని యీడెక్కడని. వాడూ నాయీడు వాడే. నేను మిలటరీలోకి వచ్చేసరికి వాడికి ఇరవైఏళ్ళు. పాతికేళ్ళ పంతులమ్మ వాడిని పిచ్చికుక్కను చేసి చాకిరీ చేయించుకుంటోంది.

ఉన్న అరికరం మాగాణీ అమ్మి టూరింగు సినిమాపెట్టారు. అబ్బాయి లిబ్బాయిలూ వాళ్ళు. మూడు రోజుల్లో దివాలాతీసి ఊరుకుంటాడు.

చెయువుగట్టుమీద నాలుగు పెద్ద మర్రిచెట్టులుండేవి. ఆ మర్రిచెట్టెక్కి చెట్లాకి దూకుతూ - అల్లరిచేయటం ఎంత సరదాగా ఉండేది.

ముసలమ్మ ! యింకా బ్రతికుందో లేదో ! దేశంలో ఎవరుచచ్చిపోయినా మూడురోజులదాకా ఏడ్చింది ఏడ్చి నట్లే ఉండేది. తనూ చావాల్సివస్తుందని భయమేమో గోల. వెళ్ళటంతోటే వెక్కివెక్కి ఏడుస్తూ కావలించుకుంటుంది.

అరచిరిపెట్టినా రాగికానీ చేతులతో పెట్టేదికాదు.

సుబ్బులు ఎంతమంది పిల్లల్ని కన్నదో ! ఈ పాటికి అయిదారుగుర్ని కనకుండా ఉంటుందా ? దానికి పిల్లలంటే ప్రాణం. అడపిల్లల జీవితాలలో పరిణామాలు చాలా తొందరగాజరుగుతాయి.

పార్వతి ! ముమ్మూర్తులా సుబ్బిలా ఉండేది. కాలేజీలోకెల్లా పెద్దదైంది పార్వతి. ఎంత నీరసంగా చూసేది. తను కాలేజీలో చేరిన కొత్తల్లో ఆంధ్రరాష్ట్రాన్ని గురించి బల్లగుద్ది ఉపన్యాసం చెప్పాక చేతులు నొప్పి పట్టేదాకా చప్పట్లుకొట్టి - ఒంటరిగా మాట్లాడుతూ వుంది అని ప్రశ్నించుకున్నాడు.

"సంగీతం తీసెలాంటి కుర్రాడిది. తెలివిగల వాడేవి. బుద్ధిమంతుడని. నీకంటె నుంచి అల్లుణ్ణి తెచ్చుకోగలరా ?" అని బ్రహ్మానందం తల్లి అన్నమాటల్లో రామూ సమాధానం వెతుక్కున్నాడు.

ఆ తరువాత సుబ్బులకు ఏదో సంబంధం రావటం, బాయం అవటం - పెళ్ళి జరగటం - అత్తవారింటికి వెళ్ళటం జరిగింది.

ఆరోజు తనకి బాగా గుర్తు.

సుబ్బులు అత్త వారింటికి కెళ్తోంది. డాబామీద కూర్చుని తను కళ్ళారా చూశాడు. తనకి తెలియకుండానే కళ్ళలో నీళ్లు గిర్రుమని తిరిగినయ్, ధారలై కన్నీళ్ళు నేలమీద పడ్డాయ్. తను సుబ్బుల్ని పెళ్ళి చేసుకోవాలని ఎప్పుడూ అనుకోలేదు. తనకి ఆ ఆలోచనే రాలేదు.

ఆ మధ్య అమ్మ కూడా అంది. "ఏరా సుబ్బుల్ని యిస్తారుట చేసుకుంటావా" అని నవ్వుతూ అంది అమ్మ. తన మాటలు సమాధానం "ఛీ-పాపు" చెప్పి సిగ్గుతో ముఖం ముడుచుకుని డాబా ఎక్కి ఆకాశంలోకి చూశాడు రాము.

మరి సుబ్బులు కాపురానికి వెళ్తుంటే తన కెందుకంత వెర్రిబాధ కలిగింది ?

సుబ్బులు తనకి దక్కలేదన్న బాధకంటె - పరాయివాడి సొత్తయి పోతున్నదనే బాధ ఎక్కువైంది.

సంవత్సరం గడచి పోయింది.

కాలేజీలో జేరాడు. అందరితో పాటు పార్వతికూడా కాలేజీలో చదువుతూంది. ఆడపిల్లలందరిలోకి ఆమె అందకత్తె అని అందరూ గుర్తించిన విషయం. రామాని ఆకర్షించింది ఆమెలోని అందంకాదు. ఆమెలో సుబ్బులు పోలికలున్నాయి.

సుబ్బులు వెళ్ళి చేసుకుని వెళ్ళిపోయింది. పార్వతి కాలేజీలో చదువుతూంది.

పార్వతి షికారుకు రావటం - తమ పరిచయం - మరింత ధృఢపడటం రామూ ఆహ్వానించాడు.

♦ ♦ ♦

పరీక్షలు దగ్గరకొస్తున్నాయి. పార్వతికి ఎకనమిక్సు చెప్పేభారం తనకు తా వరించి పరిగ్రహించాడు రాము. 'హజ్బెన్ యుటిలిటీ థీరీ' ఎంత చెప్పినా పార్వతికి గ్రహింపుటం లేదు.

ఇద్దరికీ తలకాయనొప్పి పట్టుకుంది. కాసేపు రిక్రియేషన్‌కోసం డాబామీదకు పోయారు. పరీక్షలు దయ్యాల్లామీద పడుతున్నాయి. చదవాలని ఎవరికీలేదు. ప్యాసవాలని యిద్దరికీ ఉంది.

చదవకుండా ప్యాసవాలనే విద్యార్థులందరూ కోరుకుంటారు. పల్లానికి పారాలనే నీరు బయలుదేరుతుంది. ఆకట్టులేకపోతే నీరు పల్లానికే పారుతుంది. అదృష్టంకలిసొస్తే విద్యార్థులు చదవకుండానే ప్యాసౌతారు. వెన్నెలలో చదువురాదు.

పండువెన్నెల్లో మొండిగోడల డాబాపై పార్వతి పళ్ళోళ్ళపడుకుని ఆకాశంలోకిచూస్తూ నక్షత్రాలు లెక్కపెట్టినక్షణం లక్షస్వర్గాలు కనిపించాయి తనకు.

"నిష్పక్షపాతం రామూ" అంటూ తలను వళ్ళోనుంచి తప్పిస్తూ పార్వతి చిరుకోపం చూపెట్టినప్పుడు తను చాలత్రాగే పనికూనలా మారాం చేసాడు.

ఆ క్షణంలో ఇద్దరి నిశ్వాసాలూ ఒక్కటై, ఇద్దరి హృదయాలూ ఒకటిగా స్పందించినయ్. ఇద్దరి జీవనాశాల్లోనూ వేడినెత్తురు పురివిప్పి పొర్లింది.

అప్పటికి తరికి పందొమ్మిది సంవత్సరాలు. కళల్లోనూ, కావ్యాల్లోనూ స్త్రీ సౌందర్యాన్ని గురించి చదివాడతను. వయసుకత్తెల వలపుసొంగుల్ని గురించీ, వంపుసొంపుల్ని గురించీ ఊహించేవాడు.

పార్వతి ! పది హేడేళ్ళ మల్లెపువ్వు వల్లో పూపలా నిద్రపోతూ తన పోకలకు రూపం కల్పించుకుంటూ స్వప్నాలను వాస్తవం చేసుకుంటున్నాడు.

కాలం కరగిపోతున్నది. వెన్నెల వాలిపోతున్నది. రాత్రి కడచిపోతున్నది. పరీక్షలు దగ్గరకొస్తున్నాయి. పార్వతి సిగ్గుపడుతున్నది. పార్వతి వల్లో కక్షుమూసిన తనకు ప్రపంచం కనిపించటంలేదు.

మూసిన కళ్ళల్లో మూగిన స్వర్గాలు ఒక్కసారిగా ఊగిపోయాయి. పీడకల ! ఆకాశపు అత్యున్నత శిఖరం నుంచి పాతాళపు చీకటికొసలను రెక్కలు విరిగి ఒరిగిపోయిన క్షుద్ర విహంగం కేకపెట్టింది.

తనకి సుబ్బుల్ని యివ్వకపోవటానికి కారణం ఏమిటి ? తనకేలేని ఆస్తి వల్లనగూ ? అటువంటిది పార్వతిని తనకు ఎలా పెళ్ళిచేసుకోవటం ?

తను తండ్రి ఆస్తిలాగా [illegible] చెయ్యకపోతే [illegible] కూడా కాలేజీకి వెళ్ళేవాడు కాదూ ?

పార్వతి పుట్టినరోజు పండుగ బహుమతి కొని యివ్వటానికి పదిరూపాయలు లేక నిస్సత్తువ నచ్చిపోలేదూ ?

"పార్వతి బి. ఎ. ప్యాస్తైనంతమాత్రాన నాకే ఉద్యోగం రావుకుతుంది. గుమాస్తా భార్యవై నీవేం సుఖపడతావు ?" నల్లపువ్వుల పరికిణీకి అంటుకుపోయిన పూచిక ముళ్ళను తీస్తూ తను ప్రశ్నించినప్పుడు పార్వతి ఏమంది ?

"ఏం ఫర్వాలేదు రామూ. నిన్ను తప్పకుండా చేసుకుంటాను" అంటూ జాలిగా నవ్వి, కొంటెగా గిల్లింది పార్వతి.

పార్వతి కళ్ళల్లో మెదిలింది రామూకు.

"బాగా ఆలోచించు పార్వతీ, మా యింట్లో ఇనప సంచాలూ - సోఫాలూ, డ్రాయింగు రూములూ ఏవీ ఉండవు" అన్నాడు తను.

దిగువతరత్వంలో సౌందర్యం లేదని తెలిసే అన్నాడు.

రామూకి వెలవెలబోతున్న యింట్లో తుప్పుపట్టి ఊడలు తేగిన యినపసంచాలూ - లోపల్ళు విరిగి చీకిపోయిన సోఫాలూ - పగిలిపోయిన అద్దాలూ విరిగిపోయిన కాఫీ మగా కనిపించాయి.

రామూ కళ్ళలో నీళ్ళు తిరిగాయి. తన సంసారం ఎందుకిలా అయింది. ఎంత హుందాగా బ్రతికేవ ? తను మీగడ తప్ప పెరుగువేస్తే వెండిగిన్నెలకేసి కొట్టిన రోజులు - ఏసైపోయాయి. పొలేరు పున్నయ్య భుజమీద స్వారీ చేస్తూ కాఫీ మరపరక్కొట్టిన రోజులు - మరమ్మతు చేయబోయి గ్రామఫోను పాడుచేసిన రోజులు - రేడియో వాల్వులు మాడగొట్టిన రోజులు - నాన్నగారితో సైకిలు దొడ్డుబండిపై పొలం వెళ్ళిన రోజులు అన్నీ నిజంకావూ ?

రామూ కళ్ళలో నీళ్ళు ఆరిపోయాయి. ఏదీ నిజంకాదు. ఎప్పుడూ నిజంకాయి. ఏదీ నిజంలేదు.

పార్వతి తనని నిజంగా ప్రేమిస్తూంది. ఎందుకు ప్రేమిస్తూంది ?

తను అందంగా ఉంటాడా ? ఏమో ! తనకు తెలియదు.

గోలట్ల ఉద్యోగం లూగించేలా చేసే ఉపన్యాసాలూ, కవిత్వాలూ - జీవితంలో ఎందుకు పనికొస్తాయి.

తను గొప్ప నటుడని కితాబు పెట్టారు. ఎన్నో బహుమతులు పొందాడు నిజమే. అవన్నీ ఎందుకు పనికొస్తాయి. తనదగ్గరున్న మూడు వస్త్రాల డజన్ల కప్పులూ - పతకాలూ, సర్టిఫికెట్లూ, పార్వతిని ఎలా సుఖపెడతాయి. దూరంగా తనని చూసి పార్వతి ప్రేమిస్తుంది. తనతో బ్రతకవలసివస్తే ?

ఊహించినంత తేలికగా దారిద్ర్యాన్ని అనుభవించగలదా ?

పార్వతి తనకి కాకుండా పోతుందేమో. తనస్వప్నాలు కరిగిపోతాయి. తన స్వర్గాలు బరిగిపోతాయి.

ప్రపంచంలో పూపలన్నీ శాపాలయి విరుచుకుపడ్డట్టు కంపించాడు రామూ.

పార్వతి నవ్వుతూ మిఠాయిపుండల నోట్లోపెట్టి "ఏమిటి దీర్ఘాలోచనలో పడ్డావు రామూ" అంది.

ఆమె వదనం ఎంత ప్రశాంతంగా ఉంది ! పార్వతి తనని ప్రేమిస్తోంది. నిజంగా పార్వతి తనని ప్రేమిస్తోంది!

గతాన్నో, భవిష్యత్తునో తల్చుకుని ప్రస్తుతానికి దుఃఖభోజనం చేసుకోటమెందుకూ ? తనూ గొప్పవదువుచదివి పెద్ద ఉద్యోగం చెయ్యకూడదని ఎక్కడుంది ?

తనలో ఆరోగ్యం వుంది. ఆశలూ వున్నవి. ఎన్నడూ పార్వతిని త్యాగం చెయ్యకూడదు.

తనకోసం, పాపం జాలిగా చూసే పార్వతి త్యాగం చేయటంలేదూ ?

అనవసరమైన సందేహాలతో - తను తప్పటడుగు వేయదల్చుకోలేదు.

పార్వతి ఎవరికీ కాదు. తనది !

పార్వతీ తనూ - ఒకే యింట్లో, ఒకే జీవితం గడపాలి.

పార్వతికి పిల్లలంటే ప్రాణం - తనకూ పార్వతికి కలిగే [illegible] పాయి ఎంత తియ్యగా ఉంటాడూ ?

తను ఆఫీసు నుంచి యింటికి వచ్చాడు. నవ్వుతూ పార్వతి కాఫీ యిచ్చింది. చిన్నబాబు మారాంచేస్తూ కాఫీ కప్పు తోశాడు. కాఫీ చిందిపాంటు [illegible]పోయింది. పార్వతి వాడ్ని సంపకాయ కొట్టింది. తను పార్వతుల బుగ్గపై నున్నితంగా, చురుగ్గా ఒక్కటి వడ్డించి "నిన్న నువ్వు చేసిన ఘనకార్యం ఏమిటీ - వాడు పాంటు పాడుచేస్తే, నువ్వు కోటునించా సిరా పోశావ్" అన్నాడతను.

వేయికళ్ళు కరిగే వేడిభాగాలకు లెక్కచేయకుండా క్లాసులోకి దూసుకుపోయే పార్వతి "ఏం రామూ ! ఈ [illegible] నాన్న పేరు పెడ్దాం" అంటుంది గోముగా.

తను ఫీల్డేదంటాడు. ఆమె నిష్ఠూరాలు వేస్తుంది. తను సమీపించి ఒప్పుకోడు. జాలిగా చూస్తుంది. కరగిపోతాడు. కంట తడిపెడ్తుంది. జారిపోతాడు.

ఆమె ముఖంపై నాట్యంచేసే ముంగురులు సర్దుతూ "యిద్దరు పిల్లల తల్లి అయినపుడు నీ మాటకు ఎదురేముంది ?" అంటాడు తను.

పార్వతి నవ్వుతుంది. ఆ నవ్వుకు మూతిని సున్నాలా చుట్టి రుసరుసా చూస్తుంది. తనుదగ్గరకుతీసుకుంటాడు.

వేడి వేడి. నిస్వాసాలు పొంగిపొర్లే ఉత్రేకాలు- ఉబికిపోతున్న నెత్తురు- యింకా దగ్గరకి యింకా-దగ్గరకి యింకా- యింకా-

"ఛీ-రామూ అందరిలానే నువ్వూ" అంటూ కంట తడిపెట్టింది పార్వతి.

రామూ ముఖం పాలిపోయింది రెక్కలు విరిగిన పక్షిలా కూలిపోయాడు-

"క్షమించు పార్వతీ" అన్నాడు సిగ్గుతో.

"ఎందుకూ? నీవు అందరిలాంటి వాడవుకావని యింత చనువిచ్చాను- అయినా నీ అటలునే సాగినిచ్చే దాన్నైతేగా" అంది.

ఇంటరు ప్యాసై డాక్టరీ చదవటానికి వెళ్తూ చిట్టీ వ్రాసిన చివరి ఉత్తరం- తనకు అర్థం కాలేదు.

"రామూ నన్ను క్షమించకు. నేను పెళ్లి చేసుకోలేను. కాని జీవితంలో పెళ్లి చేసుకోవటం అంటూవస్తే నీతోనే" అని రాసింది.

"నీవుకూడా వృద్ధిలోకివచ్చి-మనస్నేహం చెడకుండా ఉంటే అదే బదివేలు" అని చివరివాక్యం.

తట్టా బుట్టా కట్టుకుని బయల్దేరాడు మద్రాసు పార్వతిని చూడ్డానికి కోట్టులులోకి కబురంపి—

ఆమెకోసం ఎదురు చూస్తూనుంచున్నాడు. కాలరు నలుపుకుంటూ చెమట తుడుచుకుంటూ.

పార్వతి-జాలిగా చూసే పార్వతి తనని మోసి ఏమని పలకరిస్తుంది ? ఎలా నవ్వుతుంది.

"అబ్బాయిగారి సంగతి నాకు తెలుసు ఎదురుచూస్తూనే ఉన్నా" అంటూ గేలిచేస్తుంది !

"వక్కలు యింకా నములుతున్నారా ?" అని ఆరాతీస్తుంది.

"జైనాక్యులర్సు కు స్పెల్లింగ్ చెప్పు" అంటూ పాండిత్యం పరీక్షిస్తుంది.

పార్వతి వచ్చింది. నవ్వుతూ రాలేదు. బుగ్గన పొట్టపడలేదు.

"అబ్బాయిగారి సంగతి నాకు తెలుసు "అంటూ గేలిచెయ్యలేదు.

"బావున్నారా ?" అంది ముభావంగా.

తనని ఎంత గౌరవంగా పిల్చింది ? బావున్నావా రామూ - అనలేదు.

"అలా కెడ్దాం రా కాసేపు" "నాకు టైం లేదు. చదువుకోవాలి" ఎంతటి నిర్దాక్షిణ్యమైన జవాబు !

పార్వతికోసం ఎన్నివందలమైళ్లు ప్రయాణం చేసికచ్చాడు ! రైలు ముందుకు పరుగెత్తిన ప్రతిఅడుగూ పార్వతికి దగ్గరౌతున్నానని సంబరపడలేదూ ?

మండిగోడల డాబాపై మసక వెన్నెల్లో కబుర్లుచెబుతూ నోట్లో మిఠాయి పెట్టిన పార్వతి !

రంగుగళ్ళ సిల్కు జేబురుమాలా చేతికిస్తూ తనని మచ్చిపోవద్దని మారాం చేసిన పార్వతి—

తనకోసం కిటికీదగ్గర వళ్ళంతా కన్నుచేసుకుని ఎదురుచూసే పార్వతి -

తనకోసం ప్రపంచంద్వష్టిలో చెడ్డదైన పార్వతి-ఎంత నిర్దాక్షిణ్యంగా బదాలిచ్చింది !

రామూనవ్వాడు. నవ్వుకున్నాడు. కన్నీరు తుడుచుకున్నాడు.

తనెంత దుష్టుడనీ. ఎంత అసహ్యకరమైన జీవితం ? పార్వతిలాంటి అందని లక్షకోసం ఆరాటపడ్డాడు.

తనకి ప్రేమ ఎలా అందుతుంది ? తనబాధ ఎవరు అర్థం చేసుకుంటారు? తనకి అర్హతలేదు - లోభిత్వం ఉంది- పోనీ పార్వతి మంచి పనే చేసింది. సుఖపడ్తుంది.

ఏ రెజిస్టెడ్ ఆఫీసర్నో పెళ్లిచేసుకుని హాయిగా బ్రతుకుతుంది.

తినో ? ఛీ - ఎందుకీబ్రతుకు - బాధగా దగ్గాడు - పాపం పెలకటే కానికి వెళ్ళేయిన ఏనే క్షణమచ్చింది. చావు బ్రతుకుల మధ్య నేలాడుతున్నాడు. తనకి రాగూడదూ ? రాదు.

తనూ రెజిస్టెడ్ ఆఫీసరైతే - అవాలి - ఎలా ? -యుద్ధంలో జేరితే- చచ్చిపోతే - మరేమంటిది. బ్రతికితే- పార్వతి మళ్ళీ జాలిగా చూస్తుంది.

యుద్ధం యుమ్మరంగా జరుగుతున్న రోజులు. ఎమర్జన్సీ ట్రయినింగు అయ్యాక ఇటలీ పంపించారు. రామచంద్రకు అయిదువందలు జీతం ! మిలటరీ యూనిఫారంలో తనెంత హోందాగా ఉన్నాడూ —

ఇప్పుడు పార్వతి చూస్తే - "ఎంత నుందిన కాల్చావ్" అంటూ జాలిగా నవ్వుతుంటుంది.

బుగ్గనస్పొట్ట పడుతుంది మళ్ళీ.

వాన వెలిసింది. ఇంకా తెల్లవారలేదు. రైలుకూతవిని పెట్టే బెడ్డింగూ కూలీకి పట్టించి బయలుదేరాడు బయటికి మేజర్ రామచంద్రం.

ఆ ఫస్టుక్లాసు కంపార్టుమెంటులో ఒకే కుటుంబం ప్రయాణం చేస్తూంది. అన్నీ గడ్డకు, కూర్చుని ఆ అమ్మాయి కేసి చూశాడు. ముగ్గురు పిల్లల తల్లి ! భర్తతో ప్రయాణం చేస్తూంది.

ఆమెను చూసి, రామూ సుఖం వివర్ణమైంది. దూసుకుపోతున్న రైలు బండి దూరమై, అతని ముఖం అదృశ్యమై పోయింది.

గంట తర్వాత లిరుగుబండిలో వెనక్కి వస్తున్న రామచంద్రను గుర్తుపట్టాడు స్టేషన్ మాస్టరు.

"క్రూటి కెట్టు తీసుకున్నాను మళ్ళీ రిటర్నయ్యారే" అన్నాడు.

"వెనక్కి వెళ్ళాల్సి వచ్చింది" అన్నాడు. "క్రితం రైలులో జేళ్ళాల్సిన. ఇంక రైలు అప్పుడే కదలదు. కుపామ మళ్ళీ వెనక్కి తిరిగింది" అన్నాడు స్టేషను మాస్టరు.

రామచంద్ర ఆకాశంలో క్రమ్మిన కాయమబ్బులకేసి చూస్తున్నాడు.

"ఇంతకీ నీ రెక్కొడిన వెళ్ళానే?" అడిగాడు ఆ చాదస్తుడు.

"ప్రపంచం ఆవలివరకు" అంటూ పార్వతికి పిల్లలంటే ప్రాణం - ముద్దొస్తుంది. అప్పుడే-అనుకున్నాడు.

కాసుకుబ్బులు ఊరుసుతూ కుంపోతగా వస్త్రం తుడిచినయ్. ఆ నీటితో కలసిపోయింది మేజర్ రామచంద్ర అశ్రు కన్నీటిబొట్టు.

విశాలాంధ్ర

గ్రంథసమీక్ష

ప్రజలు - ప్రభుత్వము

టాల్‌స్టాయ్

వెల : 1—4—0

అనువాదం:

శ్రీ జానపాటి సత్యనారాయణ

ప్రకాశకులు:

దేశోద్ధారక గ్రంథమాల,

నారాయణగూడ, హైద్రాబాదు.

టాల్‌స్టాయ్ సుప్రసిద్ధ రష్యన్ రచయిత, తత్వవేత్త. గాంధీజీ ప్రారంభించిన సాత్విక నిరోధ పోరాటపద్ధతి కవసరమైన తాత్విక పునాదులు, టాల్‌స్టాయి రచనలలో ఉన్నాయి. టాల్‌స్టాయి పట్ల తనకుగల గౌరవ భావానికి చిహ్నంగా, గాంధీజీ దక్షిణాఫ్రికాలోని తన ఆశ్రమాన్ని టాల్‌స్టాయి ఆశ్రమమని నామకరణం చేశారు.

ఈ గ్రంథంలో, ఘోరకృత్యములు, దేశభక్తి - ప్రభుత్వము, సాంఘిక సంస్కర్తల కొక విజ్ఞప్తి, అరాచకము అను నాలుగు అధ్యాయాలున్నవి. టాల్‌స్టాయి - గాంధిలేఖలు పుస్తకానికి అనుబంధంగా చేర్చబడినవి.

జారు చక్రవర్తి యొక్క నిరంకుశ పరిపాలన యుగంలో జీవించిన టాల్‌స్టాయి, ఆ నిరంకుశ విధానాన్ని ఖండించాడు. రైతుల దుర్భర దారిద్ర్యాన్ని, ప్రభుత్వాధికారులు సేరస్తులపట్ల అవలంబించే క్రూరత్వాన్ని టాల్‌స్టాయి ఈగ్రంథంలో చక్కగా వర్ణించాడు.

అంతేకాదు, అసలు ప్రభుత్వమే దౌర్జన్యానికి చిహ్నమని, కనుక ప్రభుత్వ వ్యవస్థతో ఆదరం చేసి ఆదర్శ సమాజం కావాలని టాల్‌స్టాయి కలలు కన్నాడు. ఈ భావమే టాల్‌స్టాయి తాత్విక ధోరణి కంతా మూలం.

అయితే, అట్టి సమాజం ఏర్పడుతుందా? ఏలా ఏర్పడగలదు? అందుకు గాను ఆదర్శవంతులైన వ్యక్తులు ఏం చేయాలి? ప్రభుత్వ దౌర్జన్య విధానాన్ని ఎలా ప్రతిఘటించాలి? మొదలైన సమస్యలకు టాల్‌స్టాయి సూచించినపరిష్కారమార్గాలు ఈ గ్రంథంలో వివరించబడ్డాయి. టాల్‌స్టాయి వాక్యాలలోనే చెప్పాలంటే ఆ పరిష్కారమార్గం ఇది.

"దౌర్జన్యాన్ని, దౌర్జన్యం ద్వారా ఎదుర్కోవటం ఒక పద్ధతి. కాని దీని వలన ప్రజాసానుభూతి కోల్పోతాము. ప్రభుత్వంతో సహకరించి కొద్ది కొద్ది సంస్కరణలను ప్రవేశపెట్టుట రెండవ పద్ధతి. ఈ రెండు నిరుపయోగములు..... కనుక ప్రభుత్వముతో దౌర్జన్యరహిత సహాయ నిరాకరణకు గడంగవలెను."

ఈ గ్రంథం పూర్తిగా చదివినట్లయితే గాంధీజీ తాత్విక సిద్ధాంతాలకు టాల్‌స్టాయి సిద్ధాంతాలకుగల సాన్నిహిత్యం బోధపడగలదు.

జారిస్టు నిరంకుశత్వాన్ని ఖండించి, ప్రజలపట్ల అపారమైన ఆదరాభిమానాలను ప్రదర్శించి, మానవులంతా సోదరులవలె జీవించవలెనన్న ఉన్నతాశయాన్ని బోధించిన టాల్‌స్టాయి, రష్యా సామాజిక పరిణామంలో గొప్ప పాత్రను నిర్వహించాడు. టాల్‌స్టాయిలోని ఈ మానవత్వమే ఆయన రచనలను విశ్వజనీనతను కలిగించాయి.

అనువాదం చక్కగా ఉంది. ఇంతటి ఉత్తమ గ్రంథాన్ని తెలుగులో ప్రచురించిన దేశోద్ధారక గ్రంథమాలవారి కృషి ప్రశంసనీయం.

నివేదన-టాల్‌స్టాయ్

వెల 1—0—0

అనువాదం:

రెంటాల గోపాలకృష్ణ

ప్రచురణ: ఆదర్శ గ్రంథమండలి

విజయవాడ.

టాల్‌స్టాయి మానసిక పరిణామాన్ని ఈ గ్రంథం వివరిస్తుంది.

బాల్యంలో క్రైస్తవ మతంపట్ల అపారభక్తి విశ్వాసాలను ప్రదర్శించిన టాల్‌స్టాయి, కాలక్రమేణ, క్రైస్తవ మతాధికారుల మూఢాచారాలను, మతం పేరుతో జరగే మోసాలను అసహ్యించుకోసాగాడు. దేవుడులేడు అనే నాస్తికవాదంవైపు ఆకర్షింపబడ్డాడు. కాని దేవుడులేడని చెబుతూనే, తోటి మానవులపట్ల జాలి ప్రదర్శించకుండా, కేవలం సుఖలాసలసులైన రష్యన్ ధనికవర్గ వ్యక్తుల ప్రవర్తనతో టాల్‌స్టాయి విసుగు చెందాడు. క్రైస్తవ జీవితంలో, జాలి, నీతి, సమానత్వం - అమలు పెట్టకుండా, క్రీస్తుపట్ల మూఢభక్తి ప్రదర్శించినా, లేక దేవుడు లేడని నిరాకరించినా ఈ రెండూ ఆచరణలో నిష్ప్రయోజనమే నని టాల్‌స్టాయి భావించాడు.

చివరకు టాల్‌స్టాయి తన నూతన సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు. "మతంలో కొంత సత్యం, కొంత అసత్యం కలిసిఉన్నాయి." "విశ్వాసం అంటే అర్థంలేదు అని ఇదివరకుత్రోసిపుచ్చాను. ఇప్పుడు అర్థమున్నదని అనుకొని దానిని పూర్తిగా తెలుసుకోటానికి ప్రయత్నిస్తున్నాను."

టాల్‌స్టాయి ప్రధానంగా సంఘ సంస్కర్త, మత సంస్కర్త. ఆయన తాత్విక సిద్ధాంతం భావవాదం.

మతమౌఢ్యాన్ని ఖండించి, సమానత్వభావాలను వ్యాపింపజేసినమేరకు, టాల్‌స్టాయి సిద్ధాంతాలు, సామాజిక పరిణామానికి దోహదకరమైనాయి. అంతకంటె శాస్త్రీయమైన, సిద్ధాంతాలకు మార్గాన్ని సుకరం జేశాయి.

నిలకడమీద నిజం

(టాల్‌స్టాయి కథలు)

అనువాదం - రెంటాల గోపాలకృష్ణ.

వెల 1-0-0

ఆదర్శ గ్రంథ మండలి

విజయవాడ

ఈగ్రంథంలో, నిలకడమీదనిజం, మనుషులు ఎలాజీవిస్తారు, పవిత్రుడు అను మూడు కథలున్నాయి.

ఇవాన్ డెనిసొవిచ్ ఆక్లెసోవ్ అను వర్తకుడు అన్యాయంగా హానికేసులో ఇరికించబడి, సైబీరియాకు ప్రవాసం పంపివేయబడ్డాడు. తాను నిర్దోషినని ఆక్లెసోవ్‌కు తెలుసు. కాని అసలు నేరస్థుడెవరో తెలియదు. కొంతకాలానికి అసలు నేరస్థుడుకూడా మరొక నేరానికి పట్టుబడి సైబీరియా చేరుకున్నాడు. ఆతనివై ఫిర్యాదు చేయడానికై అవకాశం వచ్చినప్పటికి ఆ అవకాశాన్ని ఆక్లెసోవ్ ఉపయోగించుకోడు. 'అపకారికి ఉపకారము నెపమెన్నక చేయువాడు' ఆక్లెసోవ్. దాంతో ఆ నేరస్థుడికి పరివర్తనకలిగి తన నేరాన్ని అంగీకరించి, ఆక్లెసోవ్ నిర్దోషి అని తెలియజేస్తాడు. కాని తన నిర్దోషిత్వం ప్రపంచానికి తెలియకముందే ఆ ఆక్లెసోవ్ మరణిస్తాడు.

రెండవ కథలో, మైఖేల్ అను దేవదూత తాను చేసిన అకార్యాలవల్ల మానవజన్మ ఎత్తి సిమన్ అను చెప్పులుకుట్టే వ్యక్తివద్ద పనిచేసి తన పాపం పరిహారం పిన తర్వాత తిరిగి స్వర్గానికి వెళ్ళిపోతాడు. పోతూపోతూ "మనుషులంతా కలిసి పరస్పర ప్రేమతో జీవించాలని దేవుని ఆశయం. స్వార్థపరత్వం పనికిరాదు" అని బోధించి, తన పట్ల ప్రేమాదరాలను చూపించిన సిమన్ కుటుంబాన్ని ఆశీర్వదిస్తాడు. దుర్మార్గులను, హంతకులను సైతం, శిక్షించుట ద్వారాకాక, హృదయ పరివర్తన ద్వారా సంస్కరించటం సాధ్యమౌతుందని, 'పవిత్రుడు' అను మూడవ కథలో టాల్‌స్టాయి నిరూపించటానికి యత్నించారు.

కథలన్నీ చక్కగా ఉన్నాయి. ముఖ్యంగా రెండవకథ, రచనాశిల్పంలో ఉన్నత శ్రేణికి చెందినది.

—బలరామమూర్తి.

స్వీకారం

విజయవాడ సిటీ డైరెక్టరీ అండ్ హూఈజ్‌హూ [1956]

ఎడిటర్:

శ్రీ పోలవరపు శ్రీహరిరావు.

వెల : మూడు రూపాయలు

ప్రచురణ : సమాజసాహితి

విజయవాడ - 2

★

సవితాదేవి డైరీ

రచయిత:

శ్రీ కొడవటిగంటి కుటుంబరావు

వెల : రూ పాయి.

ఆర్య శ్రీప్రచురణాలయం,

54/55 మైక్రోఫోన్ స్ట్రీట్,

మద్రాసు - 14.

★

ధూపదీపాలు

రచయిత: శ్రీ పిల్లలమర్రి

వేంకట హనుమంతరావు

వెల : రూ పాయి.

ప్రతులకు : రచయిత, శారదాపీఠము, పట్టాభిపురము, గుంటూరు.

★

పూజాపుష్పాలు

రచయిత్రి:

శ్రీమతి పిల్లలమర్రి సుశీల

వెల : ముప్పావలా

ప్రతులకు : రచయిత్రి

శారదాపీఠము, పట్టాభిపురము,

గుంటూరు.

★

కెమికల్ ఇండస్ట్రీ

ఇంగ్లీషు, తెలుగు భాషలలో వెలువడిన మొదటిసంచిక మాకార్యాలయానికి అందింది. కట్టడాలసంరక్షణకై పేసే రంగుల విషయం ప్రబోధించుట, రెండవ పంచవర్ష ప్రణాళికలో ఈ పరిశ్రమలపట్ల హెచ